

# ఓటమి

వేమూరి సత్యనారాయణ

చండీఘర్‌లో రైలుదిగిన ఇరవైమూడు నిమిషాలకే 'యురేకా' అనుకోవలసి వచ్చింది గంగరాజు.

గంగరాజు తెలుగువాడే. చండీఘర్‌లో అతను ఉద్యోగం చెయ్యడంలేదు. ఉద్యోగాన్వేషణలోనూ రాలేదు. (ఉద్యోగాన్వేషణలో చండీఘర్ కొచ్చిన గంగరాజు కాదు రాజరాజు అయినా కానీ ఇరవైమూడు నిమిషాలకే ఉద్యోగం దొరికించుకొని 'యురేకా' అనుకొంటాడని కొందరుపాఠకులనుకొంటారేమోనన్న నా అనుమానపు అత్యాశను మన్నించండి) గంగరాజు ఉన్నవాడు. దబ్బెక్కటే కాక బుర్రలో సరుకూ ఉన్నవాడే.

స్కూలు ఫైనలు చదువుతుండగా పునర్జన్మల వార్తలు పేపర్లో చదివినప్పుడు అతనిలో ప్రవేశించిన చిన్న బీజం మొలకెత్తి వృక్షమై అతన్ని సైంటిస్టును చేస్తూ ఫలించింది. గంగరాజు పునర్జన్మలపైన కృషి సాగిస్తున్న సైంటిస్టు.

అక్కడా అక్కడా పునర్జన్మ జ్ఞానం కలిగిన కొందరు మనుషులను పరిశీలించి—పునర్జన్మ అంటూ ఒకటి ఉన్నదీ అన్న నిర్ధారణ చేసుకొన్న తర్వాత కొన్నాళ్ళపాటు ఏంచేయాలో తోచలేదు అతనికి.

తోచని రోజుల్లో 'గతజన్మలో నేనెవరినై ఉంటానూ' అన్న ఆలోచన అతనిని ఏమీ తోచకుండా చేసింది. ఆ ఆలోచన పంటి కింద రాయిగా అన్పించిందతనికి. అసలు ప్రతిమనిషీ తన పూర్వజన్మను జ్ఞప్తికి తెచ్చుకొనేలా చేయగలిగే మార్గమేదైనా ఉంటే బాగుండును అనీ అన్పించింది. అప్పటికే ఆ రంగంలో కొంత కృషిజరిపి ఉండటంతో, తానే ఆ పని కెందుకు పూనుకోకూడదూ అనుకొన్నాడు. అనుకోవడంతో ఊరుకోలేక అసలు రంగంలోకే దిగాడు.

ఆ పరంగా సాగించిన పరిశోధనలో ఒక మహాద్భుతమైన కంప్యూటరు తయారైంది గంగరాజు కృషిఫలితంగా. నలుగురికీ ఆ విషయం చెప్పేముందు—ముందు తాను నవ్వులపాలు కాకుండా ఉండేందుకు ముచ్చటగా ముగ్గురిపైన ఆ కంప్యూటర్‌ని ప్రయోగించి చూద్దామనుకొన్నాడతను.

ఇద్దరిపైన పరిశోధన జరపగా, కంప్యూటరు ఆ ఇద్దరిలోనూ పూర్వజన్మ జ్ఞాపకాలను కదిలించింది. మూడో కేసుగా, తన ఇంట్లో పనిచేసే రంగడిపైన ప్రయోగం చేశాడు గంగరాజు.

కంప్యూటరు ద్వారా రంగడు—చండీఘర్‌లో ఒక ధనవంతుడనీ, మూడంతస్తుల భవనంలో నివసించేవాడనీ, పదిహేనేళ్ళ క్రితమే మెట్లుదిగుతూ హార్ట్‌అటాక్ వచ్చి మరణించాడనీ తెలుసుకొన్నాడు.

ఆ విషయాన్ని రూఢి చేసుకొనేందుకు చండీఘర్ కొచ్చి-రైలు దిగిన ఇరవైమూడు నిమిషాలకే 'యురేకా' అనుకోవలసి వచ్చింది గంగరాజు.

రంగడు చెప్పిన వివరాలు నిజమేనని తేలింది. రంగడి గత జన్మ తాలుకు ఇంట్లోని మెయిన్ హాలులోవున్న గత జన్మ తాలూకు రంగడి ఫొటో (దండతో) కూడ చూశాడు గంగరాజు. జననం మరణం తేదీలు కూడా రంగడు చెప్పినదానికి సరిపోతూనే ఉన్నాయి.

ఆనందంతో గంతులు వేసింది గంగరాజు ఈ జన్మ తాలూకు హృదయం!

*  *  *

చండీఘర్‌నుంచి తిరిగివచ్చిన రోజే ర్ణయించుకొన్నాడు. సరిగ్గా ఆ మరడు సాయంత్రమే పత్రికా విలేఖరుల సమా ంం ఏర్పరచి తన విజయం గురించి వివరిద్దా ని. ఆ కంప్యూటర్‌కు "పూర్వజన్మ జ్ఞాన దాయిని" అని పేరుకూడా పెట్టేశాడు.

ఆ యంత్రం గురించిన విశేషం పేప లో రాగానే. పేటెంటు తీసుకొని. ఫ క్టరీ లైసెన్సు తీసుకొని 'లార్జ్‌స్కేల్'లో ఆ యంత్రాలు ఉత్పత్తిచేసి విదేశాలకు ండా ఎగుమతి చెయ్యొచ్చని పథకాలు సు కొన్నాడు. వినాలికి అత్యంత ఆశాజనక న భవిష్యత్తు అతనిముందు ఆకృతి దాల్చ ని విల్పినట్లనిపించిందతనికి.

ఆ పొయంత్రం నాగేంద్రబాబుకి తన పథకం అంతా వివరించాడు.

నాగేంద్రబాబు గంగరాజుకి చిన్న నం మంచి స్నేహితుడే. అంతేకాదు ఆ స్నే హం ద్వారానే పరిచయమైన గంగరాజు పెద న్న కూతురు కవితతోకూడా నాగేంద్రబ బకు స్నేహం కలసింది. ఆ స్నేహం కాలక్రమేణా పరిణామం చెంది ప్రేమగా మారింది. కొన్నాళ్ళు రహస్యంగానే ప్రేమించుకొన్న వాళ్ళిద్దరూ ఒకరోజు గంగరాజు దగ్గర జాయింటుగా బైటపడ్డారు. గంగరాజు సంతోషించాడు. తన పెదనాన్నతోనూ, నాగేంద్రబాబు తండ్రితోనూ మాట్లాడి ప్రేమికులకు పెద్ద కష్టంలేకుండా పెళ్ళికీ వప్పించాడు. ఆ పెళ్ళి ఇంకా నెల రోజులలో కాబోతూంది.

మొదట ఈ యంత్రం కనిపెట్టడానికి గంగరాజు ప్రయత్నాలు మొదలు పెట్టినప్పుడు నాగేంద్రబాబు నవ్వేశాడు. "స్నేహితుడివే కాదు....బావవుకూడా కాబోతున్నావు. నీ క్షేమం నేనుచూడాలి....ఈ పిచ్చి చేష్టలు మాని శుభ్రంగా ఏదైనా ఉద్యోగం చేసుకో" మని సలహా కూడా ఇచ్చాడు.

తన సలహా పాటించనందుకు కొంత కాలం అలిగి అతనితో మాట్లాడలేదు కూడా!

అయితే...తర్వాత గంగరాజు ప్రయత్నం ఫలించే సూచనలు కనిపించినప్పుడు ఏమాత్రం సంకోచంలేకుండా ఒకప్పటి తన సలహాకు చెంపలేసుకొని, హృదయ పూర్వకంగా అభినందించాడు నాగేంద్రబాబు.

ఇప్పుడు చండీఘర్‌నుంచీ తిరిగివచ్చిన గంగరాజు పథకం విన్న నాగేంద్రబాబు సంతోషంతో అతన్ని కావలించుకొన్నాడు.

"ఇప్పుడు నాకేమనిపిస్తోందో తెలుసా రాజూ! నేను ప్రేమించిన కవితను పొందుతున్నానన్న ఆనందంకంటే .... ఆ కవిత ద్వారా నిన్ను బావగా పొందుతున్నానన్న ఆనందమే ఎక్కువగా అన్పిస్తోంది...అయాం వెరీ హేపీ....సో హేపీ...." అంటూ ఎక్సయిట్ అయిపోయి మాట్లాడాడు.

"ఈ విషయంలో నీకూ భాగముందిరా ఫూల్. ఆనాడు నన్నంతగా నిరుత్సాహపరుస్తూ నువ్వు మాట్లాడకపోతే ఇంత పట్టుదల పెరిగేదిగాదు నాకు....తెలుసా" అని నవ్వాడు గంగరాజు.

కాస్సేపు ఆ మాటా ఈ మాటా మాట్లాడు కొని వెళ్ళబోతూ. "అవున్రా....రాజూ.... మరి నా పూర్వజన్మ సంగతి ఎప్పుడు చెప్పిస్తావ్ నాచేత...." అన్నాడు నాగేంద్రబాబు నవ్వుతూ.

"దానికేం బ్రహ్మప్రయత్నం అక్కర్లేదు. ....ఇట్సెవెరీ సింపుల్ ఆపరేషన్.... అయినా పూర్తిగా ఓ. కె. అనుకొనేవరకూ





ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

నుంచి

హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు

మేము తయారుచేయునవి

ప్రపంచ ప్రఖ్యాతిపొందిన హెర్‌క్యులస్, ఫిలిప్స్, బి.ఎస్.ఏ. సైకిళ్లు; ఒలింపిక్, బ్రూక్స్, హెక్టర్ సైకిల్‌సీట్లు; Tru-Wel ERW స్టీల్ ట్యూబులు; కోల్డ్-రోల్డ్ స్టీల్ స్ట్రిప్; METSEC కోల్డ్‌రోల్ మెటల్ సెక్షన్లు; టి.ఐ. మరియు హెర్‌క్యులస్ సైకిల్ చెయిన్లు; డైమండ్ రోలర్ చెయిన్లు; మిల్లర్ డైనమో ల్యాంపు సెట్లు.

ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిడ్.


మద్రాసు-600 001

పొప్రైటర్లు:

టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా, ది రైట్ శాడిల్స్ ఆఫ్ ఇండియా ట్యూబ్ ప్రాడక్ట్స్ ఆఫ్ ఇండియా. టిఐ మెటల్ సెక్షన్స్

అనుబంధ పరిశ్రమలు:

టిఐ డైమండ్ చెయిన్ లిమిటెడ్, టిఐ మిల్లర్ లిమిటెడ్




ఎవరికీ చూపించదలుచుకోక....నీ కొక్కడికే చూపించలేదు .... కమాన్....రా....ఇప్పుడే చూద్దాం" అంటూ 'లాబ్'లా మలచుకొన్న తన రూంలోకి దారి తీశాడు గంగరాజు.

అక్కడ టేబిల్‌పైన రెండు రేడియో సెట్లలాటివి పెట్టబడి వున్నాయి. రకరకాల వైర్లు బయటికి వేళ్ళాడుతూ గజిబిజిగా కన్పించాయి నాగేంద్రబాబుకి.

"అలా మంచంపైన పడుకో....అంతా ఒక్క పదిహేను నిమిషాలలో తెలిసిపోతుంది...." అంటూ ఆ యంత్రంవైపు అడుగువేశాడు గంగరాజు.

"ఏమోరా నాయనా....ఆ వైర్లు అదీ... ఏమౌతుందో ఏమిటో....భయంగా ఉంది" అనుమానంగా అన్నాడు నాగేంద్రబాబు.

"చైల్డిష్....అంత భయమయితే ఎలా? చూడు ఈ రెండు వైర్ల చివర్లూ నీ కణతల దగ్గర టేప్‌వేసి బిగిస్తాను. అయిదే నిమిషాలు....అసలీ యంత్రం బ్యాటరీతోనే పని చేస్తుంది. మామూలు బ్యాటరీనే....టార్చ్‌లో వేసుకొనే సెల్స్ పన్నెండు వాడాలి... పన్నెండు బ్యాటరీ సెల్స్ ఎంత కరెంట్ ప్రొడ్యూస్ చేస్తాయి. నీకేం భయంలేదు... వైర్లు నీకు కనెక్ట్‌చేసి యంత్రం ఆన్‌చేసిన అయిదు నిమిషాలలో నీ మనసు నువ్వూహించలేనంత వేగంతో గతంలోకి చొచ్చుకుపోతుంది....నీ ఆలోచనలను అదే సమయంలో....అదిగో ఆ రెండో యంత్రం రికార్డు చేస్తుంది. నువ్వూహించలేవు.అయిదు నిమిషాలలో నువ్వు నీ గతజన్మంతా గుర్తు చేసుకొంటావు....అదంతా ఆ మిషను రికార్డు చేస్తుంది. అయితే నువ్వు గుర్తుచేసుకొన్నదేదీ నీకు తెలియకుండానే జరుగుతుంది. రికార్డు అవడంకూడా కోడ్ సిగ్నల్స్‌ద్వారా జరుగుతుంది. ఆ తర్వాత ఆ యంత్రాన్ని ఆన్‌చేస్తే నీకు కేవలం బీప్....కీప్....కూ....పీ....ఇలా అర్థంలేని శబ్దాలు విన్పిస్తాయి తప్ప వివరం తెలియదు. ప్రస్తుతానికి వాటిని డీకోడ్ చెయ్యడం నాకు మాత్రమే తెలుసు. ఇక ముందు తయారుచెయ్యబోయే యంత్రాలకు ఒక్కోదానికి ఒక్కోరకమైన కోడ్ తయారుచేస్తాను. దానిని డీకోడ్ చేసే పద్ధతితో సహా యంత్రం అమ్మకాలు జరపాలన్నమాట...."

"ఓకే....కానీ .... అయామ్ రెడీ...." అంటూ వెళ్ళి మంచంమీద పడుకొన్నాడు నాగేంద్రబాబు.

అతనికి తను గతజన్మ తెలుసుకోబోతున్నానన్న ఆలోచన అద్భుతంగా తోచింది. ఎంత త్వరగా తెలుసుకొందామా అన్న ఆత్రమూ పెరిగింది.

గంగరాజు, నాగేంద్రబాబుని కళ్ళు మూసుకోమన్నాడు. రెండు వైర్ల చివరలు తెచ్చి అతని రెండు కణతలకూ నొక్కిపట్టి పైన టేప్ అంటించాడు. యంత్రాలను సరిగా అమర్చి స్విచ్ ఆన్‌చేశాడు.

సరిగా అయిదు నిమిషాల తర్వాత యంత్రం ఆపేసి, వైర్లు తీసి నాగేంద్రబాబుని లేపాడు. అతని పరిస్థితి రోజుల తరబడి నిద్ర లేనివాడిలాగా ఉంది. కళ్ళు మూతలుపడుతున్నాయి.

భయపడుతూ ఖంగారుగా అన్నాడు నాగేంద్రబాబు "ఏరా ఇలా అయిపోతున్నాను....ఏమైంది....యామై ఆల్‌రైట్."

ఫక్కున నవ్వాడు గంగరాజు. "ఖంగారు పడకు. అయిదు నిమిషాలలో నీ మనసు అనంతమనదగ్గ రీతిలో ఆలోచనలను భరించడంవల్ల అలా ఉంటుంది నీకు....అలా రిలాక్స్ అయి పడుకో. నిద్ర పడుతుంది. ఒక్క అరగంటలో మామూలుగా అయిపోతావు. ఈలోపు నేను టేపును డీకోడ్ చేస్తాను. టేపు పూర్తిగా డీకోడ్ చెయ్యాలంటే రెండురోజులైనా పడుతుంది. ముందు కొంతభాగం....చివరిభాగం చూస్తాను. మిగతాది నెమ్మదిగా తెలుసుకోవచ్చు.

అంతా నమ్మశక్యంగానట్లు అన్పిస్తోంది నాగేంద్రబాబుకి....ఆలోచన కొనసాగకుండానే నిద్రలోకి జారిపోయాడు.

* * *

అరగంట తర్వాత లేచాడు నాగేంద్రబాబు. దీక్షగా టేపులోని శబ్దాలు వింటూ కాగితంపైన వాటిని డీకోడ్‌చేస్తూ కన్పించాడు గంగరాజు.

"ఏరా....తెలిసిందా....ఏ వూరు మాది? నేనెవర్ని ...నా వాళ్ళెవరు....ప్లీజ్ త్వరగా చెప్పరా...." అతన్ని చూస్తూనే ఆత్రంగా ప్రశ్నలవర్షం కురిపించాడు.

రాస్తున్న గంగరాజు తలతిప్పి నవ్వి అన్నాడు "చావబోతున్నావు....ఇంకొక్క రెండు నిమిషాల్లో అయిపోతుంది...."

"గంగరాజూ...." ఖంగారుగా అరిచాడు నాగేంద్రబాబు.

పకపకా నవ్వాడు గంగరాజు "అంతా అనుమానమే నీకు....ఈ చావు ఇప్పటిది కాదు....గతజన్మది....ఈలోపు ముఖం కడుక్కొని రా....పూర్తయిపోతుంది...."

నాగేంద్రబాబు ముఖం కడుక్కొచ్చేసరికి పేపర్లపైన పెన్ను మూసిపెట్టి, సిగరెట్టు కాలుస్తూ కూర్చున్నాడు గంగరాజు.

"ఇంక చెప్పు....ఎవర్ని నేను...." కూర్చుంటూ అడిగాడు నాగేంద్రబాబు.

"చదువుతా విను" కాగితాలు తీసుకొని చదవసాగాడు గంగరాజు.

"మాది మచిలీపట్టణం....మా నాన్నగారి పేరు సూర్యనారాయణ....అమ్మ జానకి...."

"ఆగు....రాజూ....అలా కాదు. నువ్వు చదివేసే వున్నావుగా క్లుప్తంగా చెప్పు....

చదవొద్దులే" చదవడంలో ఆలస ్ని భరించలేక అడిగాడు నాగేంద్రబాబు.

"సరే తీరిగ్గా ఇంటికెళ్ళి చదు: ో" అంటూ ఆ కాగితా లందించి చెప్పస ాడు గంగరాజు.

"పోయిన జన్మలో నువ్వు బాగా ున్న వాళ్ళ బిడ్డవు. సూర్యనారాయణగారు లా ారు. బందర్లోకెల్లా ప్రసిద్ధులు. విపరీ ్మైన సంపాదన.... చాలా గారాబంగా ె ావు నువ్వు. ఒక్కతే చెల్లెలు నీకు. బుగ్గ లెక్కువగా ఉండటంతో 'బుగ్గల బూ ి అని పిలిచేవారట అంతా. స్కూల్లోకెళ్ళాక ూడా మగపిల్లలు మీ చెల్లెల్ని 'బుగ్గలబూ ి అని పిలిస్తే నువ్వు చీటికీమాటికీ వాళ్ళతో గువ పెట్టుకొనేవాడివట. అన్నీ ఇటువంటి ంఘట నలే. నువ్వు థర్డ్‌ఫారంలోనూ, మీ ె ఫస్ట్ ఫారంలోనూ ఉన్నారు. అక్కడిక ి అపి చివరికెళ్ళాను. సారీ; చాలా దార ుమైన విషయమిది. చివర.... మీ చెల్లెల పెళ్ళి నిశ్చయమై ఇంకా పెళ్ళి నాలు ురోజు లుందనగా స్టవ్‌దగ్గర చీర అంట ుంది. పెద్దగా మంటలు...."

వింటూనే గిర్రున కళ్ళలో నీళ్ళు తిరి గాయి నాగేంద్రబాబుకి .... అయోమయంగా వింటూ కూర్చున్నాడు....

".... అన్నయ్యా.... కాలిపోతున్నాను.... రక్షించు.... అరుపులు విని నువ్వుపరిగెత్తావు. టెరిలీన్ బట్టల్లో ఉన్నానన్న విషయమే మరిచిపోయి ఆ మంటలు ఆర్పబోయి.... నీ బట్టలకూ మంటలంటుకొన్నాయి.... నిమిషా లలో నలుగురూ వచ్చి మంటలార్పే లోపు.. బాగా కాలిపోయింది మీ ఇద్దరి ఒళ్ళంతా.... ఆస్పత్రికి తీసికెళ్ళినా లాభంలేక పోయింది... ఇద్దరూ నిమిషాల తేడాలో మరణించారు.... .... అరె.... ఏమిటిరా అలా అయిపోయావ్.. పిల్లీ .... జరిగి వుండొచ్చు.... అప్పుడెప్పుడో చనిపోయిన దానికి. ప్రత్యేకంగా తెలుసు కొంటే తప్ప గుర్తు రానిదానికి బాధ .... ఛఛ ... జస్ట్ ఎంజాయ్ ది ఫాసినేషన్ ఆఫ్ నోయింగ్ ఇట్ ...."

ఆయినా నవ్వలేకపోయాడు నాగేంద్రబాబు. "అయినా .... ఇటువంటి సంఘటనలగురించి తెలుసుకోకుండా ఉంటేనే మంచిదిరా.... సినిమా తెరపై బొమ్మల్ని చూసే, కళ్ళలో నీళ్ళు తిరుగుతాయే ఒక్కొక్కప్పుడు.... ఇది నా జీవితమే .... గత జీవితమే కావచ్చు.... అన్న ఆలోచన .... భరించడం కష్టమే.... నువ్వు డీకోడ్ చేసేప్పుడు ఇటువంటివి వీలయి నంతవరకూ ఎవాయిడ్ చేస్తే మంచిదేమో."

"ఓర్నాయనా .... జన్మాంతరాల సెంటి మెంట్లా ఇవి" నవ్వేశాడు గంగరాజు.

* * *

"నాకంటే నీ ఫ్రెండే ఎక్కువా నీకు...." సుడిగాలిలా దూసుకొచ్చి అడిగింది మర్నాడు ఉదయం ఎనిమిది గంటలవేళ కవిత.

"ఏమిటీ దండయాత్ర .... ఏం చేశాను నేను...."

"ఏం చేశావా? నిన్న ఆయనకు పూర్వ జన్మ...."

"తెలిసింది .... అప్పుడే నీకొచ్చి చేరే శాడూ .... ఇప్పుడేం పోయింది. నువ్వూ తెలుసుకో...."

"తెలుసుకోక ఊరుకుంటానా .... రా.... ఇప్పుడే...."

"పదవమ్మా....వస్తున్నా పద."


*With the best compl nents from :*

**YADALAM & COMPANY**

Brokers
Commission Agents
Export Intermediar es

I, Thathamuthiappan Street,
P. B. No. 1582
Madras-600 001
Cable : MAHAJOTHI
Telex No. : MS 319
Phone :
Office : 39015 (5 Lines)
Res. : 442399 . 665141 . 666691

నాగేంద్రబాబు చెప్పిన వివరాలు విన్న దేమో, కవిత ఏ జంకూలేకుండా వెళ్ళి మంచం పైన పడుకొంది. అయిదు నిమిషాలు యంత్రం ఆన్‌చేసి ఉంచాక కళ్ళు విప్పి "అన్నాయ్.... వివరంగా రాసి ఉంచు .... నే నెలాగూ నిద్రపోవాలిగా .... ఎంత త్వరగా మెలకువ వస్తుందా అని ఉంది...." అంటూనే నిద్రలోకి జారింది.

చెల్లెలి ఆత్రానికి నవ్వుకొంటూ, కోడ్‌లో ఆమె పూర్వజన్మ విశేషాలు రికార్డు చేసిన యంత్రాన్ని ఆపరేట్ చేస్తూ ఆ విశేషాలు రాసేందుకు కూర్చున్నాడు గంగరాజు.

కట్ .... కట్ .... టిక్ .... కీ .... కూ .... కిక్ కిక్ .... యంత్రం శబ్దాలు వెలువరిస్తోంది.

"మాది మచిలీపట్టణం .... మా యిల్లు మాచవరంలో చర్చి పక్కసందులో ఉంది.... రెండంతస్తుల ఇల్లు ....ముందు గార్డెను.... మా నాన్నగారి పేరు...."

వింటున్న గంగరాజు ఉలిక్కిపడ్డాడు రాయడం ఆపి, దీక్షగా వినసాగాడు.... రెండు నిమిషాలలోనే యంత్రం ఆపి చివరిభాగానికి జరిపి మళ్ళీ ఆన్‌చేశాడు.

ఆ యంత్రంలో నుంచి వచ్చే శబ్దాలు పిడుగుల వర్షంలా, కొన్నివేల ఆటంబాంబుల ప్రేల్పుడులా, చురకత్తి ఝళుపుల్లా వినిపించ సాగాయి అతనికి. ఒళ్ళంతా చెమటలు పట్టింది. కడుపులోనుంచీ వణుకు. ఓపిక లేకుండా కూలబడిపోయాడు. కాసేపు గొణిగి యంత్రమూ ఆగింది.

అరగంటయ్యాక లేచింది కవిత "అన్నాయ్....ఎవర్నిరా నేను....అసలు ఆడ దాన్నేనా.... మగవాడ్ని మారి ఈ జన్మలో... ఆడపిల్లగా...." ఒకటే గొడవగా అడగ సాగింది.

ఏ జవాబూ చెప్పని అన్నను చూసి మూతి ముడుచుకుంది. కోపంగా వెళ్ళి కుదుపుతూ అడిగింది "అన్నయ్యా....ఏమైందిరా...."

ఉలిక్కిపడ్డ గంగరాజు కవితవైపు చూశాడు. మాటరానట్లుగా, ఓపిక లేనివాడిలా మెల్లిగా అన్నాడు "సారీ .... కవితా.... యంత్రం పనిచెయ్యలేదు .... సమ్‌థింగ్ వెంట్ రాంగ్....ఏదో లోపం జరిగింది...."

ఇంత కృషిచేసి తయారుచేసిన యంత్రం పని చెయ్యడం లేదంటే అన్నయ్యకెంత బాధగా ఉందో అనిపించింది కవితకు. "పోనీరా అన్నాయ్ .... తర్వాత చూద్దాంలే....నేను నిరుత్సాహపడుతున్నాననుకోకు .... ఇవ్వాళ కాకపోతే రేపు చూసుకొంటాము....మవ్వారికే వర్రీకాకు" అంటూ ధైర్యం చెప్పి వెళ్ళి పోయింది కవిత.

కవిత వెళ్ళగానే తలుపులు మూసి వెను దిరిగాడు గంగరాజు....ఆ యంత్రాలు నోరు తెరిచిన బ్రహ్మరాక్షసుల్లా .... వాటినుంచి వచ్చిన వైర్లు పొడవాటి విషసర్పాల్లా కనిపిం చాయతనికి. చూస్తున్నకొద్దీ ఆ రాక్షసులు తనపైకి వస్తూన్నట్లూ, ఆ పాములు తనని చుట్టుకొంటున్నట్లూ అనిపించసాగింది.

కసిగా యంత్రాలవంక చూశాడు....తటా లున వెళ్ళి అందులోని వైర్లన్నీ పీకేయ సాగాడు....యంత్రాలు రెండింటినీ ఎత్తి నేల కేసి బాదసాగాడు.

"పూర్వజన్మ జ్ఞాన ప్రదాయినీ చావు ... నువ్వు బ్రతికి మమ్మల్ని చంపకు. నువ్వే చావు ....చావు....చావు" కసిగా అంటూ యంత్రాల రూపు లేకుండా, మళ్ళీ ఎందుకూ పనికి రాకుండా ముక్కలు ముక్కలుగా చేస్తున్న అతనికి....ఆ ముక్కల్ని పిండిగా చేసి.... పిండిని ద్రవంగా మార్చి పసిఫిక్ మహా సముద్రంలో కలిపేద్దామన్నంత కసిగా ఉంది. □

ఎదురు చూడండి!

సాహసమే తన ఊపిరిగా

వస్తున్నది

సా

సాహసిక గాధల మాసపత్రిక!